మీ గ్రంథంలో ఒక ఆయతు (వచనం) ఉంది, దానిని మీరు పఠిస్తారు. ఒకవేళ అది మా యూదుల సమాజంపై అవతరించి ఉంటే, మేము ఆ రోజును పండుగగా చేసుకుని ఉండేవారం

ఉమర్ ఇబ్నె ఖత్తాబ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: ఒక యూదుడు ఆయనతో (ఉమర్ రదియల్లాహు అన్హుతో) ఇలా అన్నాడు: 'ఓ అమీరుల్ మూమినీన్, మీ గ్రంథంలో ఒక ఆయతు (వచనం) ఉంది, దానిని మీరు పఠిస్తారు. ఒకవేళ అది మా యూదుల సమాజంపై అవతరించి ఉంటే, మేము ఆ రోజును పండుగగా చేసుకుని ఉండేవారం.' దానికి ఉమర్ (రదియల్లాహు అన్హు) అడిగారు: 'ఏ ఆయతు (వచనం)?' దానికి అతను ఇలా అన్నాడు: {ఈ రోజు నేను మీ కోసం మీ ధర్మాన్ని పరిపూర్ణం చేశాను, మీపై నా అనుగ్రహాన్ని పూర్తి చేశాను మరియు మీ కొరకు ఇస్లాంను ధర్మంగా ఇష్టపడ్డాను} [అల్- మాయిదా 5:3]. అప్పుడు ఉమర్ (రదియల్లాహు అన్హు) ఇలా అన్నారు: 'నిశ్చయంగా ఆ రోజు మరియు
అది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన ప్రదేశం మాకు తెలుసు. అది శుక్రవారం రోజున అరఫాతు మైదానంలో ఆయన నిలబడి ఉన్నప్పుడు అవతరించింది.' [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

యూదులలోని ఒక వ్యక్తి విశ్వాసుల నాయకుడైన ఉమర్ రదియల్లాహు అన్హు వద్దకు వచ్చి ఇలా అన్నాడు: "మీ గ్రంథమైన ఖుర్ఆన్ లో మీరు పఠించే ఒక ఆయతు ఉంది, ఒకవేళ అది మా యూదుల సమాజంపై మా గ్రంథమైన తౌరాత్ లో అవతరించి ఉంటే, ఈ గొప్ప ఆయతు అవతరించినందుకు కృతజ్ఞతగా మేము ఆ రోజును పండుగగా జరుపుకునే వాళ్ళం." అప్పుడు ఉమర్ రదియల్లాహు అన్హు అతనితో ఇలా అన్నారు: "అది ఏ ఆయతు?" దానికి అతడు ఇలా అన్నాడు: {ఈ రోజు మీ కొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను,మీ పై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను ఇంకా ఇస్లాంను మీ ధర్మంగా సంతృప్తిసమ్మతితో ఇష్టపడ్డాను}. ఉమర్ రదియల్లాహు అన్హు ఇలా పలికినారు: ఈ పవిత్ర ఆయతు అవతరించిన ఆ రోజు మరియు ఆ ప్రదేశం మాకు తెలుసు, అది జుమహ్ రోజు అయిన పండుగ రోజున, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ అరఫాలో నిలబడి ఉన్నప్పుడు వారిపై అవతరించింది. ఆ రెండూ ముస్లింలకు చాలా గొప్ప పర్వదినములు.

https://sunnah.global/hadeeth/te/show/65298